యువత జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలి



వెంకట్రావుపల్లిలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు

రామడుగు, జనవరి11 : యువత జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, రామడుగు సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రామడుగు మండలం వెంకట్రావుపల్లి అనుబంధ గ్రామం కిష్టంపల్లిలో గ్రామానికి చెందిన మిట్ట కుమార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం వీర్ల మండలస్థాయి నాయకులతో కలిసి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. యువకులతో కలిసి క్రికెట్ ఆడుతూ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వీర్ల మాట్లాడుతూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడే క్రీడాకారులైనా గ్రామీణ ప్రాంతాలనుంచే వెళ్తారన్నారు. ప్రతి యువకుడు ఏదో ఒక క్రీడపై ఆసక్తి చూపాలని, తద్వారా జాతీయస్థాయిలో రాణించాలన్నారు. క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొందించడమే కాకుండా మానసికోల్లాసాన్ని కూడా అందిస్తాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జవ్వాజి శేఖర్, మాజీ ఎంపీటీసీ కనుకం జయకనకయ్య, బీఆర్ఎస్ నాయకులు మార్కొండ వెంకన్న, చింతపంటి అంజయ్య, ఇటిక్యాల మల్లయ్య, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు బండారి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే అక్రమ కేసులు

గంగాధర, జనవరి 11: పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావుపై అక్రమ కేసులు పెట్టి, ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ- ఫార్ములా రేసింగ్‌లో ఎలాంటి అవినీతి జరుగకున్నా, కేటీఆర్‌పై కేసులు పెట్టడం హాస్యాస్పదమన్నారు. మచ్చలేని నాయకుడు కేటీఆర్ అని, ఆయన్ను తాకాలని చూస్తే రాష్ట్రం అగ్ని గుండంగా మారుతుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టడం మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

ప్రజాపాలనలో ప్రజలకు నీళ్లూ కరువు

వాటర్ సంపును పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సురేశ్

గన్నేరువరం, జనవరి11: ప్రజా పాలనలో ప్రజలకు నీళ్లు సైతం కరువయ్యాయని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్ అన్నారు. మండలకేంద్రంలోని వాటర్ సంపు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంపు ద్వారా నీళ్లు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నిధులతో వాటర్ సంపును పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో తాటికొండ తిరుపతి, బత్తిని శేఖర్, బోయిని ప్రశాంత్, మంకలి కృష్ణ, మల్లేశ్, సాగర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం క్యాలెండర్ అందజేత

కొత్తపల్లి, జనవరి 11 : టీజీవో రాష్ట్ర సంఘం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్-2025ను టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌కు శనివారం అందజేశారు. టీఎన్జీవో సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మడిపల్లి కాళీచరణ్, అరవిందరెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్‌ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణరావు, నాయకులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

- విద్యాలయాల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు

వాణీనికేతన్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న డైరెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు

రామడుగు మండలం రుద్రారం గీతాంజలి మోడల్ స్కూల్‌లో ముందస్తు సంక్రాతి సంబురాలు జరుపుకొంటున్న విద్యార్థులు

కొత్తపల్లి/ రామడుగు/ శంకరపట్నం/ గంగాధర/మానకొండూర్, జనవరి 11: జిల్లాలోని వివిధ విద్యాలయాల్లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబురాలు ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. నగరంలోని వాణీనికేతన్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలను పాఠశాల డైరెక్టర్ రేణుక లక్ష్మీపూజతో ప్రారంభించారు. వేడుకల్లో భాగంగా ఫుడ్ ఫెస్టివల్, కైట్ ఫెస్టివల్, ముగ్గుల పోటీలు, మోహందీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యా సంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక మోహర్‌నగర్‌లోని వింధ్యావాలీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబురాల్లో బాలికలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు, వైస్ చైర్మన్ పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి. ప్రశాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ పాఠశాలలో విద్యా సంస్థల చైర్మన్ డా. పి. ఫాతిమారెడ్డి సంక్రాంతి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రామడుగు మండలం రుద్రారం గీతాంజలి మోడల్‌స్కూల్లో విద్యార్థులు ముందస్తు సంక్రాంతి సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుర్రం రాజశేఖర్‌గౌడ్ విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుర్రం దేవిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు ఎస్‌వో మాధవి బహుమతులు పంపిణీ చేశారు. గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల, మధురానగర్ సురభి, లక్ష్మీదేవిపల్లి నరేంద్ర పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు అంబర్నాంటాయి. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యాలు పర్రెం లక్ష్మారెడ్డి, గుడి అనంతరెడ్డి, వీరేశం, వీర నర్సయ్య, రాజేశం, గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని చాణక్య ఉన్నత పాఠశాల ఆవరణను విద్యార్థినులు రంగవల్లులతో నింపారు. విద్యార్థులు గాలిపటాలను ఎగురవేసి సందడి చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆడెపు రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓబన్న పోరాటం అజరామరం

కలెక్టరేట్, జనవరి 11 : దేశ స్వాతంత్ర్యం కోసం నాటి బ్రిటిష్ పాలకులపై వడ్డే ఓబన్న చేసిన పోరాటం అజరామరమని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నగరంలోని కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆయన పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఎం.అనిల్, డీఆర్‌వో పవన్‌కుమార్, ఆర్డీవో కె.మహేశ్వర్, జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతి, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు పాలకుంట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నూర ఉప్పలయ్య, బీసీ సంక్షేమ శాఖ హాస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మానకొండూర్ రూరల్, జనవరి 11: వన్నారంలో మాజీ సర్పంచ్ పొలాడి రామారావు, ఆకునూరి నర్సమ్మ ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందగా, శనివారం వారి కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట మాజీ సర్పంచ్ పొలాడి కవిత-వంశీధర్ రావు, మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు నెల్లి శంకర్, పిట్టల మధు, ఆకునూరి లక్ష్మణ్, ఆకునూరి రమేశ్, గ్రామ సీనియర్ నాయకుడు పొలాడి రామారావు, గ్రామస్తులు ఉన్నారు.

ఘనంగా ఫండస్ వార్షికోత్సవం

కమాన్‌చౌరస్తా, జనవరి 11 : జిల్లా కేంద్రంలోని కశ్మీర్‌గడ్డ ఫండస్ హైస్కూల్ వార్షికోత్సవం అట్టహాసంగా సాగింది. వేడుకలను నగర మేయర్ వై సునీల్ రావు, ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, విద్యాసంస్థల చైర్మన్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కరస్పాండెంట్ పద్మజా రెడ్డి, డైరెక్టర్ సుశాంక్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

మేయర్ ఆట విడుపు

బ్యాటింగ్ చేస్తున్న మేయర్ సునీల్ రావు

కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు శనివారం పలువురు పిల్లలతో కలిసి సరదాగా క్రికెట్ ఆడారు. చిన్నారులు వేసిన బంతులకు చక్కటి బ్యాటింగ్‌ను ప్రదర్శించారు. అనంతరం చిన్నారులతో మాట్లాడుతూ, చదువుతో పాటు వివిధ రకాల క్రీడల్లో రాణిస్తేనే రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. సెల్ ఫోన్ గేమ్స్, టీవీలకు దూరంగా ఉండాలని సూచించారు.

-కార్పొరేషన్, జనవరి 11

గ్రామ పంచాయతీల పరిపుష్టికి కృషి

మండల కేంద్రంలో ఓబన్న జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ

శంకరపట్నం, జనవరి 11: గ్రామ పంచాయతీల పరిపుష్టికి తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం గొల్లపల్లి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వడ్డె ఓబన్న జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి తమ సర్కారు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అలాగే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వడ్డెర కులస్తుల సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కొత్తగట్టు చైర్మన్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బస వయ్య, నాయకులు తిరుపతి, శ్రీనివాస్, సదానందం, హిసామొద్దీన్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య, నాయకులు శ్రీనివాస్, రాజ్‌కుమార్, రవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు విభాగాల కేటాయింపు

అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ శ్రీవాణి

కమాన్‌చౌరస్తా, జనవరి 11 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని పలువురు సీనియర్ అధ్యాపకులు, అధ్యాపకులకు విభాగాలు కేటాయిస్తూ వీసీ ఉమేశ్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. వీసీ ఓఎస్‌డీగా డాక్టర్ హరికాంత్, హాస్టల్స్ చీఫ్ వార్డెన్‌గా డాక్టర్ మనోహర్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి, అర్థశాస్త్ర విభాగం అధిపతిగా డాక్టర్ శ్రీవాణి(యూజీ), డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్‌గా డాక్టర్ సరిసిజ, డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా అబ్రరుర్ బాఖీ, యూనివర్సిటీ ఎస్టేట్ ఆఫీసర్‌గా హుమేరా తస్కీకి బాధ్యతలు అప్పగించారు. కాగా, ఇందులో పలువురు అధ్యాపకులతో పాటు, కాంట్రాక్ట్ అధ్యాపకులకు కూడా యూనివర్సిటీలో వివిధ విభాగాల్లో బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది.

రక్షణ చర్యలతోనే ప్రమాదాల నివారణ

సిబ్బందికి రక్షణ పరికరాలు అందిస్తున్న ఎస్ఈ రమేశ్ బాబు

ముకరంపుర, జనవరి 11: క్షేత్ర స్థాయిలో పనిచేసే విద్యుత్ సిబ్బంది సరైన రక్షణ చర్యలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ మేక రమేశ్ బాబు తెలిపారు. కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో శనివారం కరీంనగర్ టౌన్ సబ్ డివిజన్ సిబ్బందికి రక్షణ, భద్రతా పరికరాలు, సబ్ స్టేషన్ టూల్ కిట్స్ అందించారు. వాటి పని విధానాన్ని నిపుణులు సిబ్బందికి వివరించారు. విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు, సంబంధిత ప్రాంతానికి వెంటనే చేరుకోవడానికి కరీంనగర్ టౌన్ సబ్ డివిజన్‌కు అత్యవసర వాహనాన్ని అందజేశారు. కార్యక్రమంలో సేఫ్టీ అధికారి చంద్ర మౌళి, డీఈ రాజం, టౌన్ ఏడీఈ శ్రీనివాస్ గౌడ్, ఏఈలు, సబ్ ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆచార్య రామకృష్ణకు అలిశెట్టి అవార్డు ప్రదానం

అవార్డు అందుకుంటున్న రామకృష్ణ

కమాన్‌చౌరస్తా, జనవరి 11 : ప్రముఖ సాహితీవేత్త, కవి, విమర్శకుడు, పరిశోధకుడు, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రధానాచార్యుడు ఆచార్య కల్వకుంట రామకృష్ణ రాష్ట్రస్థాయి అలిశెట్టి పురస్కారాన్ని అందుకున్నారు. జగిత్యాలకు చెందిన కళాశ్రీ సాహితీ వేదిక ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహించిన అలిశెట్టి యాదిలో కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ ఏవీఎన్ రాజు, బలగం ఫేమ్ సత్యం, జగిత్యాల బల్దియా చైర్‌పర్సన్ జ్యోతి, తదితర ప్రముఖులు రామకృష్ణకు అలిశెట్టి అవార్డు ప్రదానం చేసి, ఘనంగా సత్కరించారు.

ట్రాలీఆటోను ఢీకొట్టిన లారీ: డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

మానకొండూర్ రూరల్, జనవరి 11: గట్టుదుద్దెనపల్లి గ్రామ శివారులోని నూజీవీడు సీడ్స్ సమీపంలో శనివారం ట్రాలీ ఆటోను లారీ ఢీకొన్న ప్రమాదంలో ట్రాలీ డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. గట్టుదుద్దెన పల్లి గ్రామ శివారులో నేషనల్ హైవే 563 విస్తరణ పనులు జరుగుతుండగా, కరీంనగర్ వైపు వస్తున్న ఓ లారీ డ్రైవర్ సమీపంలోకి వచ్చాక గమనించి అకస్మాత్తుగా బ్రేక్ వేశాడు. దీంతో దాని వెనుకాలే వస్తున్న ట్రాలీఆటోను డ్రైవర్ అకస్మాత్తుగా నిలిపివేశాడు. ఈ క్రమంలో దాని వెనుకాలే వస్తున్న మరో లారీ ట్రాలీఆటోను ఢీకొనగా, అది ముందు ఆగి ఉన్న లారీని వెళ్లి ఢీకొనడంతో క్యాబిన్ పూర్తిగా దెబ్బతిన్నది. హనుమకొండకు చెందిన ట్రాలీఆటో డ్రైవర్ గుగులోత్ సంపత్ క్యాబిన్‌లోనే ఇరుక్కుపోయాడు. స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించారు. క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్‌ను ఎంతో శ్రమించి, బయటకు తీశారు. అతడికి తీవ్రగాయాలు కావడంతో 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. నేషనల్ హైవే 563 రహదారి విస్తరణలో భాగంగా పనులు జరుగుతుండగా, సూచికల బోర్డులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఫుడ్ పాయిజన్ ఘటనలో ఎస్సీ డీడీ సరెండర్

- హెచ్‌డబ్ల్యూవో, ఏఎస్‌డబ్ల్యూవో సస్పెన్షన్

కలెక్టరేట్, జనవరి 11 : ఈ నెల 8న తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై ముగ్గురు అధికారులపై వేటు పడింది. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను ఆ శాఖకు సరెండర్ చేయడంతోపాటు, సంబంధిత హెచ్‌డబ్ల్యూవో, ఏఎస్‌డబ్ల్యూవోను కలెక్టర్ పమేలా సత్పతి సస్పెండ్ చేస్తూ, ఉత్తర్వులు విడుదల చేశారు. ముగ్గురు అధికారులు విధుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, నిబంధనలు ఉల్లంఘించడంతో వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వసతిగృహంలో ఐదుగురు పిల్లలు అస్వస్థతకు గురికాగా, వారిని వెంటనే ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లాల్సిన హాస్టల్ వార్డెన్ ప్రైవేట్ ఆర్ఎంపీతో చికిత్స చేయించడం, బాలికల హాస్టల్‌కు పురుష వైద్యుడిని అనుమతించడం, చికిత్స అందించినా కోలుకోకపోవడంతో 108లో ప్రభుత్వ దవాఖానకు తరలించాల్సి ఉండగా, ప్రైవేట్ ఆటోలో తీసుకెళ్లడం నిబంధనలకు విరుద్ధమని గుర్తించి వసతి గృహ సంక్షేమాధికారి వీ రేవా, ఏఎస్‌డబ్ల్యూవో ఎం విజయపాల్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. అలాగే, జరిగిన ఘటనను జిల్లా ఉన్నతాధికారులకు వెంటనే తెలుపకుండా, నిర్లక్ష్యం వహించాడంటూ ఎస్సీ డీడీ ఎం నాగలైశ్వర్‌ను షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు సరెండర్ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఆశాఖ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా తెలియజేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు.

అథ్లెటిక్స్‌లో శ్రీ చైతన్య విద్యార్థి ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

తిమ్మాపూర్, జనవరి11: ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీ విద్యార్థి పీ శివ జార్ఖండ్‌లోని రాంచీలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్ విభాగంలోని 110ఎం హార్డిల్స్ విభాగంలో రాణించినట్లు ప్రిన్సిపాల్ పల్లె శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థిని విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి, డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, తదితరులు అభినందించారు.

చిట్టిబాబు దిష్టిబొమ్మ దహనం

గన్నేరువరం/ తిమ్మాపూర్ రూరల్, జనవరి 11: సినీ, రాజకీయ విశ్లేషకుడు చిట్టిబాబు రజకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గన్నేరువరం మండల కేంద్రంలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం చిట్టిబాబును వెంటనే అరెస్టు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మునిగంటి నాగరాజు, గౌరవాధ్యక్షుడు మునిగంటి మొండయ్య, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సంపత్, గ్రామాధ్యక్షుడు మునిగంటి మల్లయ్య, ఉపాధ్యక్షులు మునిగంటి సత్తయ్య, తిరుపతి, ప్రధాన కార్యదర్శి రాములు, కోశాధికారులు శ్రీధర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెంలో గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో చిట్టిబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో రజక సంఘం గౌరవాధ్యక్షుడు దుడ్డేల రాజయ్య, ఉపాధ్యక్షుడు తడి గొప్పుల శ్రావణ్, ప్రధాన కార్యదర్శి మైలారం శ్రీనివాస్, కార్యదర్శి పోగుల మల్లేశ్, కోశాధికారి దుడ్డేల రమేశ్ పాల్గొన్నారు.

కేపీఎల్ 6 క్రికెట్ టోర్నీ ప్రారంభం

శంకరపట్నం, జనవరి 11: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కేశవపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ క్రీడాకారులు కేపీఎల్ 6 క్రికెట్ టోర్నీని ప్రారంభించినట్లు యూత్ క్లబ్ సెక్రటరీ బొంగోని అభిలాష్ తెలిపారు. 10 రోజుల పాటు కొనసాగే ఈ టోర్నీలో విజేతలకు బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

హుజూరాబాద్ టౌన్, జనవరి 11: పట్టణంలోని గాంధీనగర్ చెందిన కార్ డ్రైవర్ ఎర్ర రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం బాధిత కుటుంబానికి కార్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ.40 వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో కార్ డ్రైవర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గాదే శ్రీనివాస్, ఎండీ అంకుషా వలి, ఉపాధ్యక్షుడు అంబాల కన్నయ్య, కోశాధికారి మైస కర్ణాకర్, కార్యదర్శి బుర్ర కుమార్, ముఖ్య సలహాదారులు మైస సదానందం, ఎండీ సర్వర్, కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి, సమ్మయ్య, కందుగుల స్వామి, తుపాకుల శరత్, క్రాంతి కుమార్, రఘు, ఆకుల వినయ్, కొలిపాక సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో పటిష్ట భద్రత

రాంనగర్, జనవరి 11: సంక్రాంతి పండుగ సందర్భంగా బస్టాండులో రద్దీ పెరుగనున్నందున పిక్ పాకెటింగ్, చైన్ స్నాచింగ్‌తో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామని, అదనంగా సిబ్బందిని సైతం కేటాయించామని కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి తెలిపారు. శనివారం కరీంనగర్ బస్టాండ్‌ను పరిశీలించారు. అనంతరం ఆర్‌టీసీ అధికారులతో సమావేశమయ్యారు. రానున్న మూడు రోజుల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండనున్నందున ఆర్‌టీసీ అధికారులు నిత్యం మైకుల ద్వారా ప్రయాణికులను అప్రమత్తం చేయాలని సూచించారు. బస్టాండ్‌లోని సీసీ కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి, డిపో-I మేనేజర్ విజయమాధురి, ఆర్‌టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ సురేశ్, కార్గో ఇన్‌చార్జి రామారావు, వన్ టౌన్ ఎస్సై భాస్కర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మానిటరింగ్ అధికారుల కేటాయింపు

కమాన్‌చౌరస్తా, జనవరి 11 : సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాల నిర్వహణకు మానిటరింగ్ అధికారులను కేటాయిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు విడుదల చేశారు. ఇందులో భాగంగా, ఎంఈవోలు ఏ ప్రభాకర్ రావు, మధుసూదనాచారి, డీఎస్‌వో జయపాల్, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ భారీ, రెడ్డి, అంజిరెడ్డికి పలు బాధ్యతలు అప్పగించారు.

చిగురుమామిడి వాసికి డాక్టరేట్

చిగురుమామిడి, జనవరి 11: మండల కేంద్రానికి చెందిన పోలు సతీశ్ డాక్టరేట్ అందుకున్నారు. డాక్టర్ బి. బాపూజీ ఆధ్వర్యంలో 'డిటెక్షన్ ఆఫ్ డీడీవోఎస్ అటాక్స్ ఇన్ క్లౌడ్ యూసింగ్ మిషన్ లర్నింగ్ ఆర్గారిథం' అంశంపై చేసిన పరిశోధనకు గానూ పోలు సతీశ్‌కు మణిపూర్‌లోని బీర్ టకేందర్ జిల్ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. కాగా, మండల వాసికి డాక్టరేట్ రావడంపై వివిధ పార్టీల నాయకులు కంది తిరుపతిరెడ్డి, చిట్టి మల్ల రవీందర్, మేకల వీరన్న, పోలు స్వప్న, పోలు శ్రీనివాస్, కూతురు రవీందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

ఆలయానికి ఆవు దూడ వితరణ

రామడుగు, జనవరి 11: మండల కేంద్రంలోని షాపురం వేణుగోపాల స్వామి ఆలయానికి శనివారం షానగర్ గ్రామానికి చెందిన చిరుత రాంచంద్రం సంధ్య దంపతులు గోమాతతో పాటు లేగదూడను వితరణ చేశారు. కాగా, ఆలయ ఆవరణలో గోవులకోసం గోశాలను కూడా సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్న పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు వేణు ఆచార్య, భక్తులు పాల్గొన్నారు.

నూతన నియామకం

హుజూరాబాద్ టౌన్, జనవరి 11: బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ మహిళా సమైక్య హుజూరాబాద్ మండలాధ్యక్షురాలిగా శాలపల్లి గ్రామానికి చెందిన మండల సరిత నియామకమయ్యారు. ఈ మేరకు బీసీ ఆజాద